# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.01-02-2024 గురువారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, — సెక్రటరీ i/c,
విజయవాడ, తేది: 30-01-2024. — విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/229- ది.10-01-2024 బుధవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/230- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ దరావతు శ్రీనివాస నాయక్, S/o. డి.బోజ్యా నాయక్ వారికి ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.24-12-2022 నుండి 23-12-2023 వరకు రూ.14,25,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2021-2022/109, ది.24-09-2022ను చదవడమైనది.

శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము, లీజుదారుడు అయిన శ్రీ దరావతు శ్రీనివాస నాయక్ లీజు మొత్తము రూ.14,25,000/-లు నెలవారీ క్రమ వాయిదాలలో ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు.

కావున, శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము ప్రస్తుత లీజు కాలపరిమితి ది.23-12-2023తో ముగియుచున్నందున, ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తము రూ.14,25,000/-లపై 11.11% అనగా రూ.1,58,318/-లు పెంచి రూ.15,83,318/-లుగా నిర్ణయించి, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా మరియు మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.3,95,829/-లను (రూ.15,83,318/-లు / 12 నెలలు = రూ.1,31,943/- నెలకు) కాషన్ డిపాజిట్ గా చెల్లించు పద్ధతి పై మరియొక సంవత్సర కాలమునకు అనగా 24-12-2023 నుండి 23-12-2024 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109855/2022 – E.No.8675)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.208, తేది.10-01-2024 నందు వాయిదా వేయడమైనది)***

3/231- గౌరవ 44వ డివిజన్ కార్పొరేటర్ గారు మరియు గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 44వ డివిజన్ లోని RR నగర్ వాటర్ ట్యాంక్ నందు RCC రిటైనింగ్ వాల్ మరియు సిమెంట్ రోడ్ నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.47,41,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 44వ డివిజన్ లోని RR నగర్ వాటర్ ట్యాంక్ నందు RCC రిటైనింగ్ వాల్ మరియు సిమెంట్ రోడ్ నిర్మించుట గురించి.<br>రోడ్ పొడవు : 110.00 mt<br>వెడల్పు : 4.50 mt | 47.41 |
| | మొత్తము | 47.41 |

అంచనా విలువ రూ.47,41,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-115610/2023)

4/232- స్థాయి సంఘము వారు తీర్మానము నెం.228/2022-23, తేది.18-03-2023 ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడపబడుచున్న మాతా శిశు రక్షణ కేంద్రములు: 1) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రామరాజ్యనగర్, 2) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రాజీవ్ నగర్, మరియు 3) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ కృష్ణలంక ఏరియాల నందు మూడు మెటర్నిటీ సెంటర్లలో వైద్యసేవలు అందించుటకుగాను 14 మంది వైద్య సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిపై నియమించి కొనసాగించట జరుగుచున్నది. సదరు కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2024తో ముగియునందున వారి యొక్క సర్వీసులు అత్యవసరమైనందున తిరిగి ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు ఒక సంవత్సరము పాటు కాంట్రాక్టును పొడిగించవలసియున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 3 మెటర్నిటీ హోముల యందు పనిచేయుచున్న మొత్తము సిబ్బంది 14 మంది యొక్క కాంట్రాక్టు కాల పరిమితిని స్థాయి సంఘము వారి తీర్మానము నెం.228/2022-23, తేది.18-03-2023 ప్రకారము ది.31-03-2024 వరకు పొడిగించడము జరిగినది. సదరు కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2024తో ముగియునందున వారి యొక్క సర్వీసులు అత్యవసరమైనందున తిరిగి ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు ఒక సంవత్సరము పాటు కాంట్రాక్టును పొడిగించవలసియున్నది.

సదరు 14 మంది పారా మెడికల్ సిబ్బంది యొక్క సేవలు అత్యవసరమైనందున, సీజనల్ వ్యాధులు, గర్భిణీల పరీక్షలు, ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి, చికిత్స చేయుచున్నందున వారి యొక్క సేవలను కాంట్రాక్టు పద్ధతిపై మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు పొడిగించవలసియున్నది. సదరు 14మంది వైద్య సిబ్బందినకు చెల్లించుచున్న వేతనముల వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి.

| క్రమ సంఖ్య | హోదా | పని చేయుచున్న సిబ్బంది | ప్రతి నెల వారికి చెల్లించు చున్న వేతనము రూ. | 12 నెలలకు అవసరమగు వ్యయం రూ. |
|---|---|---|---|---|
| 1 | డెంటల్ అసిస్టెంట్ సర్జన్ | 3 | 35,000 | 35,000 X 3 X 12 = 12,60,000 |
| 2 | స్టాఫ్ నర్సులు | 3 | 25,000 | 25,000 X 3 X 12 = 9,00,000 |
| 3 | హెల్త్ అసిస్టెంట్స్ | 2 | 15,000 | 15,000 X 2 X 12 = 3,60,000 |
| 4 | ల్యాబ్ టెక్నీషియన్ | 2 | 25,000 | 25,000 X 2 X 12 = 6,00,000 |
| 5 | ఆయాలు | 1 | 15,000 | 15,000 X 1 X 12 = 1,80,000 |
| 6 | ల్యాబ్ అటెండెంట్స్ | 3 | 20,000 | 20,000 X 3 X 12 = 7,20,000 |
| **మొత్తము** | | **14** | | **రూ.40,20,000/-లు** |

కావున, ప్రస్తుతము పని చేయుచున్న 14 మంది మెడికల్ సిబ్బంది యొక్క కాంట్రాక్టు కాలపరిమితిని ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు మరియొక సంవత్సరము పాటు కాంట్రాక్టు కాల పరిమితిని పొడిగించుటకు మరియు వేతనములు చెల్లించుటకు సంవత్సరమునకు అగు వ్యయం రూ.**40,20,000**/-లను 2024-2025 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింద చూపబడిన రూ.95,00,000/- (తొంబై ఐదు లక్షల రూపాయలు) (210-10-11) ప్రొవిజన్ నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్1-108726/2017)

5/233- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడుపబడుచున్న ఆయుర్వేదిక్ మరియు యునానీ ఆసుపత్రుల యందు పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్లు 10 మంది యొక్క సేవలు అత్యవసరమైనందున వారి యొక్క కాలపరిమితి ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు పొడిగించవలసియున్నది.

సదరు 11 మంది కాంట్రాక్టు డాక్టర్లకు స్థాయి సంఘము వారి తీర్మానము నెం.206/2022-2023, Dt.18-03-2023 ప్రకారము 01-04-2023 నుండి ది.31-03-2024 వరకు కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించడమైనది. స్థాయి సంఘము వారి తీర్మానము నెం.129/2020-21, Dt.19-12-2020 ప్రకారము నెలకు ఒక్కొక్కరికి రూ.37,100/- చొప్పున గౌరవ వేతనముగా చెల్లించుట జరుగుచున్నది.

సదరు కాంట్రాక్టు కాలము ది.31-03-2024తో ముగియనున్నందున వారి యొక్క సేవలు అత్యవసరమైనందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు పొడిగించవలసియున్నది. సదరు 10 మంది సిబ్బందికి చెల్లించుచున్న వేతనములు ఈ దిగువున పేర్కొనబడినవి.

| క్రమ సంఖ్య | హోదా | గత స్థాయి సంఘుము వారిచే ఆమోదించబడిన మొత్తము పనిచేయు సిబ్బంది వివరములు | ప్రతి నెల వారికి చెల్లించుచున్న వేతనము రూ. | 12 నెలలకు అవసరమగు వ్యయము రూ. |
|---|---|---|---|---|
| 1 | వైద్యులు | 10 | 37,100/- | 10x37,100 x 12 = 44,52,000/- |
| మొత్తము | | 10 | | రూ.44,52,000/- |

ప్రస్తుతము పనిచేయుచున్న 10 మంది అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు డాక్టర్లు ది.01-04-2024 నుండి ది.31-03-2025 వరకు పొడిగించుటకుగాను మరియు వేతనములు చెల్లించుటకు అగు వ్యయము సుమారు రూ.44,52,000/-లను 2024-2025 సంవత్సరము బడ్జెట్లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింద చూపబడిన రూ.95,00,000/- (210-10-11) ప్రొవిజను నుండి చెల్లించుటకు స్థాయి సంఘుము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్ సి.ఎఫ్1-157960/2016)

6/234- శ్రీమతి జె.మాధవి గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-III (జూనియర్ టెక్నికల్ ఆఫీసరు) గా పని చేయుచున్నానని తన అనారోగ్య కారణాల దృష్ట్యా స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొన్నందున తనను ది:29-02-2024 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.43 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము నోటీసుగా భావించి పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules-43 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 20 సంవత్సరముల సర్వీసు పూర్తై ఉన్న యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండురు. సదరు అర్జీదారు శ్రీమతి జె.మాధవి గారు ది:26-03-1991 నందు రోడ్ గ్యాంగ్ మజ్దూర్ గా సర్వీసు నందు చేరియున్నారు. దరిమిలా డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-III (జూనియర్ టెక్నికల్ ఆఫీసరు)గా పదోన్నతి పొంది ప్రస్తుతము డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-IIIగా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికి 32 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది:20-04-1966గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది:30-04-2028 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూల్.43 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున, 20 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకుగాను ది:06-12-2023న నోటీసు జారీ చేసిన దరిమిలా ది:13-12-2023న వారి లేఖ ద్వారా సదరు పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీమతి జె.మాధవి, డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-III గారు ధృవీకరించియున్నారు. అర్జీదారురాలు ప్రస్తుతము డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-III (జూనియర్ టెక్నికల్ ఆఫీసరు)గా విధులు నిర్వర్తించుచున్నందున వారి నియామక అధికారము స్థాయి సంఘుము వారిదై యున్నందున, సదరు శ్రీమతి జె.మాధవి, డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-III వారిని ది:29-02-2024 సాయంత్రము నుండి పదవీ విరమణ చేయుటకుగాను అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘుము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.C5-120583/2023 ENo.47999)

7/235- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 64వ డివిజన్ లోని లైబ్రరీ దగ్గర ఉన్న సొసైటి బ్యాంక్ వద్ద నుండి కర్మల భవనము వరకు గల మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్ కచ్చా డ్రైన్ అయినందువలన మురుగు నీటి పారుదల కు ఇబ్బందిగా ఉందని వర్షపు నీరు పోవుటకు అంతరాయం కలుగుతుందని సదరు డ్రెయిన్ ను RCC డ్రైన్ గా నిర్మించవలసినదిగా డిప్యూటీ మేయర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మరియు 64వ డివిజన్ కార్పొరేటర్ కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.30.09 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of RCC Drain from Society Bank to Karmal bhavan at kundavari kandrika in 64th Division. | 30.09 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-101126/2024)

8/236- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 30వ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు వంతెన నుంచి దేవినగర్ రైల్వేట్రాక్ వరకు ఉన్న రహదారిని అనధికార వాహనాలు ఆక్రమించుకుని రామకృష్ణాపురం బుడమేరు బండ్ వైపు అనేక అక్రమాలు జరుగుతున్నాయని కార్పొరేటర్ గారు రామకృష్ణాపురం వద్ద బుడమేరు బండ్‌కు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరియున్నారు. సదరు పనిని OD Pipe మరియు Weld Mesh తో పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.47.51 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing fencing for Budameru Bund from Alluri Seetharamaraju Bridge to Devinagar Railway Track in 30th Division. | 47.51 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-101132/2023)

9/237- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 పరిధిలో గల భగత్ సింగ్ రోడ్డు BRTS రోడ్డు, ఫుడ్ జంక్షన్ నుండి సింగ్ నగర్ రోడ్డుకు కలిపే ప్రధాన రహదారి అయి వుండి అల్లూరి సీతారామరాజు రోడ్డు వరకు BT లేయరు బాగా గుంటలు పడుట వలన ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. కావున BRTS రోడ్డు ఫుడ్ జంక్షన్ నుంచి అల్లూరి సీతారామరాజు రోడ్డు కూడలి వరకు BT రెన్యువల్ వేయవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ నందు ఆదేశించినారు.

కావున సదరు భగత్ సింగ్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుంచి అల్లూరి సీతారామరాజు రోడ్డు జంక్షన్ వరకు BT రెన్యువల్ చేయుట కొరకు రూ.45.51 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Renewal of Existing damaged BT surface with Hot mix process to Bhagathsingh road from Food Junction to AS Raju road Junction in 28th Division. | 45.51 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయము VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11-101133/2024)

10/238- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 30వ డివిజన్ నందు, మధ్య కట్ట వెస్ట్ ఏరియాలోని మెయిన్ రోడ్డు బాగా పాడై పాదచారులు మరియు వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజల ఫిర్యాదు పై డివిజన్ కార్పొరేటర్ సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా కోరియున్నారు. అందుపై సదరు రోడ్డును పాచ్ వర్క్ చేసి సింగల్ BC లేయరు వేయుటకు అంచనాలు రూపొందించబడినది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.30.92 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT surface to Madhayakatta Road from Alluri Seetha Rama Raju Bridge to Gunadala Budameru Bridge in divisin No.30. | 30.92 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-101136/2024)

11/239- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-01-2024 నుండి ది.21-01-2024వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**<u>ది.01-02-2024వ తేదీ బుధవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

12/240- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘం వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు మరియు U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.09.08.2023 ద్వారా నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్ధిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన తేది.01.01.2024 నుండి 31-01-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిపై చేపట్టబడిన అత్యవసరమైన 63 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్ధిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది తేది.01.01.2024 నుండి 31-01-2024 వరకు నామినేషన్ పద్దతిపై చేపట్టబడిన అత్యవసరమైన 63 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E11-101571/2024)

13/241- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను ది.23-12-2023న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.24-12-2023న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటిసు ప్రకారము ది.09-01-2024వ తేదీ సాయంత్రము 4.00 గం.లకు టెండరు కమిటీ ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించడమైనది. టెండరు నందు పాల్గొనిన టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ల నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

<u>పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము:</u>

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Panuku Phaneendra Doondi, S/o. Chenna Kesava Rao, D.No.9-49-9, Kummari Street, Near Pandu Rangaswamy Temple, Kothapet, VJA-1. Cell No.9676497239. | 7,28,387/- | 10,35,000/- | **12,05,000/-** | 1,82,100/- CBI, 161821, 08-01-24 | సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |
| 2 | Gudiseva Sivaram, D.No.76-16-27/3, Bhavanipuram, VJA-12. Cell No.8297333337. | | 9,50,000/- | 11,55,555/- | 1,85,000/-, IOB, 012191, 09-01-24 | -- |
| 3 | Maguluri Rosi Babu, D.No.6-1/5-14, Vandanamvari Street, Frizer Pet, VJA-1. Cell No.9959102460. | | 9,00,000/- | 9,00,000/- | 2,50,000/-, HDFC Bank, 000701, 13-12-23 | -- |
| 4 | Md.Rameez Mohiddin, D.No.41-20/4-11A, Rahman Street dead end, Krishnalanka, VJA-13. Cell No.9640516072. | | 10,30,000/- | 8,50,000/- | 1,82,097/- Axis Bank, 000024, 09-01-24 | -- |
| 5 | Shaik Khader Nagulu, S/o. Shaik Chinna Saida, D.No.3-165, Kastala Agraharam, Guntur. Cell No.9948225448. | | 8,10,000/- | 8,00,000/- | 1,82,097/- Axis Bank, 000023, 09-01-2024 | -- |

శ్రీ పణుకు ఫణీంద్ర డూండీ, S/o.పి.చెన్నకేశవరావు గారి సీల్డ్ టెండరు నందు రూ.12,05,000/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.4,76,613/- అదనముగా ఉన్నది. శ్రీ పణుకు ఫణీంద్ర డూండీ గారు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము రూ.12,05,000/- ఆఫర్ చేసినందున, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై మరియు మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.3,01,251/-లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.N2-112806/2021 – E.No.49776)

14/242- విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 29 ఎలక్ట్రీషియన్ గ్రేడ్-2 పోస్టులు కలవనియూ, సదరు పోస్టులలో ప్రస్తుతము 6 గురు మాత్రమే ఎలక్ట్రీషియన్ గ్రేడ్-2 గా పని చేయుచుండగా మిగిలిన 23 పోస్టులు ఖాళీగా ఉన్నవనియు, సదరు పోస్టుల నందు నియమింపబడుటకు ఐ.టి.ఐ. (ఎలక్ట్రీషియన్) ట్రేడ్ టెస్ట్ లేదా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగములో డిప్లొమా అర్హతగా నిర్దేశింపబడియున్నందున, సదరు పోస్టులను భర్తీ చేయుటకుగాను విజయవాడ నగరపాలక సంస్థ నందలి వివిధ హోదాలలో పని చేయుచున్న అర్హతగల అభ్యర్ధుల వివరముల ప్రకారము తాత్కాలిక సీనియారిటీ జాబితాను ప్రచురించి

అభ్యంతరములు కోరగా, సీనియారిటీ జాబితాపై ఎటువంటి అభ్యంతరములు అందియుండనందున ఈ క్రింది తెలిపిన అభ్యర్థుల పేర్లతో కూడిన సీనియారిటీ లిస్టును ఖరారు పరచడమైనది.

| Sl. No. | Name of the employee | Designation & Code No. | Present Place of working | Date of entry into service | Date of joining in the present post | Date of Birth | Caste | Qualifications | | Any disciplinary cases are pending | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | Academic | Technical | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | E.Ravi Kiran | Office Subordinate, 7201 | Sports Cell | 05-06-2014 | 05-06-2014 | 09-09-1984 | OC | SSC, B.Com | ITI Electrician and Diploma in DCA | Probationary period not yet declared due to pending of Criminal case | Not considered at present |
| 2 | P.Lavanya | Helper | AE-I (STL) | 01-06-2016 | 01-06-2016 | 25-06-1984 | BC-D | SSC, Intermediate, B.Com | ITI Electrician | - | - |
| 3 | S.Parvathi | Helper | AE-III (STL) | 15-09-2016 | 15-09-2016 | 07-08-1991 | ST | SSC, Intermediate, BA Passed | ITI Electrician | - | - |
| 4 | B.Anil Kumar | Watchman | Secretary Cell | 11-10-2018 | 11-10-2018 | 11-05-1988 | SC | SSC | ITI Electrician | - | - |
| 5 | K.Madhusudhana Rao | Helper | PD-II Section | 01-06-2016 | 27-10-2022 | 22-09-1985 | BC-D | SSC, Intermediate | ITI Electrician, B.Tech, M.Tech | - | - |
| 6 | V.Vamsi | Helper | Circle-III STL | 20-11-2020 | 12-05-2023 | 23-07-1988 | SC | SSC, Intermediate | ITI Electrician | - | - |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్ లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు మరియు వికలాంగులకు 4% తగ్గకుండా నిర్వహించవలసియున్నదనియూ, మరియు పై విధముగా మంజూరు చేయబడిన 29 ఎలక్ట్రీషియన్ గ్రేడ్-II పోస్టులకుగాను 4 పోస్టులకు SC సామాజిక వర్గ అభ్యర్థులు మరియు 2 పోస్టులకు ST సామాజిక వర్గ అభ్యర్థులు ఉండవలసియున్నదనియు, ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్.నెం.2 సోషల్ వెల్ఫేర్ (SW.ROR1) డిపార్టుమెంటు, తేది:09-01-2004 నందు జారీ చేసిన ఉత్తర్వుల ననుసరించి సదరు పోస్టులను సీనియారిటీ మరియు అర్హతల ప్రకారము భర్తీ చేయవచ్చునని సూచించినందున ప్రస్తుతము ఒక ST అభ్యర్థి మాత్రమే సదరు క్యాడర్ నందు లభ్యతలో ఉన్నందున అర్హత గల జాబితాలో గల పైన పేర్కొన్న క్రమ సంఖ్య 2 నుండి 6 వరకు గల అభ్యర్థులకు పదోన్నతి కల్పించవచ్చును. ప్రస్తుతము రోస్టర్ నెం.43 నుండి భర్తీ చేయవలసియున్నది.

పై ప్యానల్ లో గల ఆరుగురు అభ్యర్థులలో ఒకరు (Sl.No.1) అయిన శ్రీ ఇ.రవి కిరణ్ తగు విద్యార్హతలు కలిగినప్పటికి, క్రిమినల్ కేసు పెండింగ్ లో ఉన్నందున మరియు ప్రొబేషన్ పీరియడ్ కూడా డిక్లేర్ కానందున, అతని మినహా మిగిలిన ఐదుగురు అనగా పై పట్టికలో గల Sl.No.2

నుండి Sl.No.6 వరకు గల వార్లకు పదోన్నతులు కల్పించుటకు స్థాయి సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(ఆర్.సి. సి5-132263/2017 - E.No.196394 New No.15161)

15/243- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 మరియు ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వారి U.O నోటు Rc.E.O.A. No.22/2018, Dt.09.01.2024 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశములను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.10.2023 నుండి 30-01-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిలో ఆమోదము పొందిన 62 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.01.10.2023 నుండి 30-01-2024 వరకు నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 62 పనులు రూ.243.62 లక్షలు వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.EE3-118311/2023)

16/244- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో గుణదల గంగిరెడ్డుల దిబ్బ కొండప్రాంతం నందు గల 46 MLD filteration plant బెడ్లు నకు కృష్ణా నది నుండి నీటి సరఫరా జరుగుతున్నది.

కృష్ణా నదికి పులిచింతల నుండి రా వాటర్ వదులుట వలన నీటిలో టి.డి.యస్ ఎక్కువగా ఉండడం వలన 46 MLD filteration plant నందు నీటిని శుద్ధి చేయు క్రమంలో సాధారణంగా నమోదు కావలసిన పరిమాణము కంటే తక్కువగా ఫిల్టరేషన్ అగుచున్నది. కావున ఈ ఫిల్టరేషన్ ప్లాంట్ పరిధిలో ఉన్న ప్రాంత ప్రజలకు మంచి నీటిని సరఫరా చేయుటకు తీవ్ర అసౌకర్యం కలుగుచున్నది.

ఇందు నిమిత్తము గౌరవ ఉన్నతాధికారుల యొక్క ఆదేశములను అనుసరించి 46 MLD fileration plant 3,4,5వ మరియు 6వ బెడ్లు యొక్క ఫిల్టర్ మీడియ మార్చుటకు గాను అంచనాలను తయారు చేయగా రూ.36.12 లక్షలు వచ్చియున్నది. కావున పైన తెలిపిన పనికి అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Replacement of filter media for Bed No. 3,4,5 & 6 at 46 MLD filteration plant, Gangireddula dibba Gunadala in AE-5 WS Section area. | 36.12 |
| Total | | 36.12 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకు గాను అంచనా వ్యయము రూ.36.12 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.EE-III-101208/2024)

17/245- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణలంక 22వ డివిజన్ నందు ఉన్న కోత మెషిన్ రోడ్డు బాగా పాడైపోయింది మరియు లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోవుట వలన పాదచారులకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా డివిజన్ కార్పొరేటర్ గారు లేఖ నందు కోరియున్నారు.

కావున పై లేఖ ననుసరించి సిమెంట్ రోడ్డు వేయటానికి అంచనాలను తయారు చేయుట జరిగినది. సదరు పనులకు అగు వ్యయము మొత్తం రూ.25.90 లక్షలకు ఈ క్రింది పట్టిక నందు పొందుపరచడమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing CC Road to Kotha machine road in Bhramarambha puram 22nd Division. | 25.90 |
| Total | | 25.90 |

పైన తెలుపబడిన పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.25.90 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.EE-III-101345/2024)

18/246- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న కృష్ణలంక 20వ డివిజన్ నందు ఉన్న గౌతమి నగర్ 3వ క్రాస్ రోడ్డు బాగా పాడైపోయింది మరియు లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోవుట వలన పాదచారులకు , వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున సిమెంట్ రోడ్డు వేయవలసినది గా డివిజన్ కార్పొరేటర్ గారు లేఖ నందు కోరియున్నారు.

కావున పై లేఖ ననుసరించి సిమెంట్ రోడ్డు వేయటానికి అంచనాలను తయారు చేయుట జరిగినది. సదరు పనులకు అగు వ్యయము మొత్తం రూ.24.65 లక్షలకు ఈ క్రింది పట్టిక నందు పొందుపరచడమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing CC Road to Gowthami Nagar 3rd cross road in 20th Division. | 24.65 |
| Total | | 24.65 |

పైన తెలుపబడిన పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.24.65 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-101342/2024)

19/247- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న కృష్ణలంక 20వ డివిజన్ నందు ఉన్న సత్యం గారి దొడ్డి మెయిన్ రోడ్డు మరియు క్రాస్ రోడ్డులు బాగా పాడైపోయినవి మరియు లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోవుట వలన పాదచారులకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా డివిజన్ కార్పొరేటర్ గారు లేఖ నందు కోరియున్నారు.

కావున పై లేఖ ననుసరించి సిమెంట్ రోడ్డు వేయటానికి అంచనాలను తయారు చేయుట జరిగినది. సదరు పనులకు అగు వ్యయము మొత్తం రూ.22.18 లక్షలకు ఈ క్రింది పట్టిక నందు పొందుపరచడమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing CC Road to Satyam Gari Doddi Main Road and Cross roads in Krishnalanka 20th Division. | 22.18 |
| | Total | 22.18 |

పైన తెలుపబడిన పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.22.18 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-101341/2024)

20/248- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A, తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A, తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గేజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి ఆస్థి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బంది చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ ఆధీనము: గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను:

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకోనునట్టి ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-3 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములలో సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| Sl. No. | Ward No. | Asst.No. | Name of Assessee | Half Year Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 12 | 1073255091 | జి. పూర్ణచంద్ర రావు | 2784 |
| 2 | 11 | 1073192424 | కె.రమా దేవి | 2797 |
| 3 | 13 | 1073109282 | కె.రాజేష్ బాబు | 834 |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5 (ii) ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A12-118283/2020)

21/249- విజయవాడ నగరపాలక సంస్థలోని రెవెన్యూ పరిధి నందు ప్రజల సౌకర్యార్ధం వారి సమీపములో సచివాలయాల నందు విధులు నిర్వహించుటకు ప్రైవేటు బిల్డింగ్స్ ను గవర్నమెంట్ వారి G.O.Ms.No.37, Finance (FMU-TT&B) డిపార్ట్మెంట్, తేది.07/03/2016 ననుసరించి చదరపు అడుగుకు రూ.15/- చొప్పున అద్దె ప్రాతిపదికన భవనములను లీజుకు తీసుకోవడం జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు సదరు G.O.ను అనుసరించి స్థాయి సంఘం వారి తీర్మానం నెం.80, తేది.12/02/2020న ప్రైవేటు బిల్డింగ్స్ నకు 2 నెలలు అద్దె అడ్వాన్సు మరియు చదరపు అడుగుకు రూ.16/- నుండి రూ.19/- చొప్పున, గవర్నమెంట్ వారు నిర్ణయించిన చ.అ. రూ.15/-నకు గాను అదనపు ఖర్చును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి చెల్లించుటకు గాను ఆమోదించడం జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో మొత్తము 100 వార్డు సచివాలయములకు గాను 56 వార్డు సచివాలయములు ప్రభుత్వ భవనముల యందు నిర్వహించుచున్నారు. 45 సచివాలయములకు 35 భవనములతో ప్రైవేటు భవన యజమానుల నుండి అద్దె ప్రాతిపదికన తీసుకొని సదరు భవనముల నందు సచివాలయాల విధులు నిర్వహించుచున్నారు. 8 ప్రైవేటు భవనములను ది.**31.08.2023** కు 2 సంవత్సరములు పూర్తి అయినది. సదరు భవనములను లీజు పొడిగించుటకు భవనముల

యజమానులు వారి యొక్క అంగీకారమును తెలియజేసినారు. కావున 8 ప్రైవేటు వార్డు సచివాలయములు ప్రస్తుత అద్దె పై 5% పెంపుదల చేసిన తదుపరి వివరములు ఈ క్రింది చూపిన పట్టిక నందు తెలియపరచటమైనది.

| వరుస నెం. | సర్కిల్ నెంబర్ | లీజు కాలము పెంచవలసిన సచివాలయములు సంఖ్య | నెలకు అద్దె | 5%పెంచిన మొత్తం | అద్దె పెంచిన తరువాత | లీజు పీరియడ్ పూర్తి అయిన తేది | పెంచవలసిన లీజు పీరియడ్ కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Guduru Nageswra Rao | **1073058** | 12075 | The 5% is hike is effected after completion of 2 years | 12075 | 30.06.2022 to 30.05.2023 | 01.06.2023 to 31-05-2024 |
| 2 | Pulleti Punnaiah | **1073011** | 8925 | The 5% is hike is effected after completion of 2 years | 8925 | 30.06.2022 to 30.05.2023 | 01.06.2023 to 31-05-2024 |
| 3 | Arif Unnisa Begam | **1073005** | 21000 | The 5% is hike is effected after completion of 2 years | 21000 | 30.06.2022 to 30.05.2023 | 01.06.2023 to 31-05-2024 |
| 4 | G SAMBASIVA RAO | **1073150** | 16275 | 814 | 17089 | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 5 | Chalapati Venkateswara Rao | **1073060** | 13000 | 650 | 13650 | 12-06-2021 to 11-06-2023 | 12-06-2023 to 11-06-2024 |
| 6 | Vemulamada Govinda Rao | **1073245** | 13000 | 650 | 13650 | 12-06-2021 to 11-06-2023 | 12-06-2023 to 11-06-2024 |
| 7 | Karangual Mahesh Babu | **1073103** | 15000 | 750 | 15750 | 19-08-2021 to 18-08-2023 | 19-08-2023 to 18-08-2024 |
| 8 | Konidena Samba Siva Rao | **1073105** | 16000 | 800 | 16800 | 17-08-2021 to 17-08-2023 | 18-08-2023 to 17-08-2024 |
| 9 | Turlapati Subhadra Devi | **1073108** | 14000 | 700 | 14700 | 23-08-2021 to 17-08-2023 | 18-08-2023 to 17-08-2023 |
| 10 | Turlapati Venkata Malleswara Rao | **1073104** | 10000 | 500 | 10500 | 23-08-2021 to 17-08-2023 | 18-08-2023 to 17-08-2024 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 11 | Konda Vara Lakshmi | **1073056**<br>**1073057** | 32000 | 1600 | 33600 | 19-08-2021 to 19-08-2023 | 20-08-2023 to 19-08-2024 |
| 12 | Bheemisetty sambasiva rao | **1073013** | 15500 | 775 | 16275 | 21-02-2023 to 20-02-2024 | 21-02-2024 to 20-02-2025 |
| 13 | Gujjula venkata siva reddy | **1073106** | 12750 | 638 | 13388 | 17-08-2021 to 18-08-2023 | 19-08-2023 to 18-08-2024 |
| 14 | Gujjula Naga Venkata Dinesh | **1073107** | 12750 | 638 | 13388 | 17-08-2021 to 18-08-2023 | 19-08-2023 to 18-08-2024 |
| 15 | Kommineni Venkaiah | **1073037** | 13000 | 650 | 13650 | 01-11-2021 to 31-10-2023 | 01-11-2023 to 31-10-2024 |
| 16 | A Ramachandra Rao 9493249925 | **1073009**<br>**1073010** | **37800** | 1890 | **39690** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 17 | D. Rama Reddy 9849633982 | **1073019** | **16800** | 840 | **17640** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 18 | Annapareddi Venkata Swamy 9291708888 | **1073025**<br>**1073026**<br>**1073027** | **38509** | 1926 | **40435** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 19 | Syed Shamsuddin 9440853070 | **1073041**<br>**1073042** | **27300** | 1365 | **28665** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 20 | Y.Swaroopa Rani 7702847238 | **1073049**<br>**1073050** | **36225** | 1812 | **38037** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 21 | Veera Venkata Durga Usha Rani 8374390236 | **1073052**<br>**1073053** | **22995** | 1149 | **24145** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 22 | Kathi Kasthuri Bai 98481125383 | **1073061** | **17609** | 880 | **18489** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 23 | T Sankara Gopala Krishna Murthy 9394476584 | **1073062**<br>**1073063** | **28350** | 1418 | **29766** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 24 | Hanumolu Koteswara Rao 8498952374 | **1073065**<br>**1073066** | **29400** | 1470 | **30870** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 25 | M.Guravamma & Others 9573535396 | **1073070** | **17684** | 884 | **18569** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 26 | Shaik Mohiddin 9866024786 | **1073080** | **28523** | 1427 | **29950** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 27 | Sabavathu Lakshmikanthamm a | **1073283** | **13167** | 659 | **13826** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 28 | P.Srinivasa Bhaskar Reddy | **1073272** | **11550** | 578 | **12128** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 29 | P Uma Shankar Reddy | **1073064** | **11550** | 578 | **12128** | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 30 | V VENKATESWARA RAO | **1073074** | **15750** | 788 | 16538 | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| 31 | P. SURYA CHANDRA RAO | **1073077** | **15750** | 788 | 16538 | **01.01.2023 to 31.12.2023** | **01.01.2024 to 31-12-2024** |
| | | **Total** | **594237** | **27617** | **621854** | | |

పై పట్టిక నందు తెలిపిన పాత అద్దె నెలకు రూ.5,94,237/-లు (సం.నకు రూ.5,94,237/- X 12 నెలలు = రూ.71,30,844/-) 5% పెంపుదల తర్వాత నెలకు రూ.27,617/-లు (సం.నకు రూ.27,617 X 12 నెలలు = రూ.3,31,404/-)లకు గాను **సం.నకు రూ.**3,31,404**/-లు అదనపు ఖర్చు.**

కావున G.O.Ms.No.37, Dated:07/03/2016 ననుసరించి ప్రతి రెండు సంవత్సరములు పూర్తి అయిన తదుపరి 5% అద్దె పెంపుదల విషయముపై స్థాయి సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A11-100880/2020)

22/250- విజయవాడ నగరపాలక సంస్థ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కన నిర్మించిన 320 చ.అడుగుల విస్తీర్ణములో గల షాపును టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు అనుమతి ఇచ్చిన కౌన్సిల్ తీర్మానము నెం.MC/2021-2022/634, ది.18-12-2021ను చదవడమైనది.

సదరు తీర్మానమును అనుసరించి, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం కాంప్లెక్స్ ప్రక్కనే ఆనుకొనియున్న షాపు నెం.1

(హరిత అంగడి షాపు) ను లీజుకు కేటాయించుటకు ది.12-01-2024న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.27-01-2024న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా సదరు షాపు నెం.1నకు మూడు (3) టెండర్లు దాఖలు అయినవి. షాపు నెం.1నకు నిర్వహించిన బహిరంగ వేలము వివరములు, ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కు లు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 35 | శ్రీ ముండ్లపాటి నస్వంత్ కుమార్, S/o .యం.రాంబాబు, డోర్ నెం.53-3-7/2 RCM చర్చి దగ్గర క్రీస్తురాజపురం విజయవాడ – 8. Cell No. 9110540869 9110542502 | 9,26,000/- | 9,99,999/- | 10,45,000/- | 2,31,500/- | 800/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | | మన్నే దినేష్, S/o.యం.మురళి, డోర్ నెం.7-111, మానికొండ, కృష్ణాజిల్లా-521260. | 9,26,000/- | 9,50,000/- | 10,40,000/- | 2,31,500/- | 800/- | 2వ టెండరుదారుడు |
| 3 | | బొడ్డు రాజు, S/o. బి.నారాయణరావు, డోర్ నెం.52-2-8A, హరిజనవాడ, గుణదల, విజయవాడ -520004. Cell No.8328140547 | 9,26,000/- | 9,76,500/- | 10,20,000/- | 2,31,500/- | 800/- | -- |

బహిరంగ వేలము నందు షాపు నెం.1నకు శ్రీ ముండ్లపాటి నస్వంత్ కుమార్ రూ.10,45,000/-లతో హెచ్చు టెండరుదారుడిగా నిలిచియున్నారు.

కావున, పట్టికలో చూపబడిన షాపునకు బహిరంగ వేలములో ఆఫీసు వారు నిర్ణయించిన ధరావత్తునకు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారుడి యొక్క టెండరును ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుడి నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మొత్తము మరియు గుడ్ విల్ పై GST @18% మరియు 6 నెలల అద్దెను అనగా రూ.800/- X 6 నెలలు = రూ.4,800/-లు సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ రూ.15,000/-లు వసూలు

చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి, Column No.8 లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-116012/2021 – E.No.29045)

23/251- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ముత్యాలంపాడు కర్మల భవనమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.12-01-2024న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.27-01-2024న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | **రిమార్కులు** |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | M/s.Mutyalampadu Residential Welfare Association, rep. by Sri Penumatsa Venkata Subba Raju, S/o P.Pattabhi Ramaraju, D.No.21-5-14/2, Pattabhi Ramaraju Street, Mutyalampadu, Vijayawada-520011. Cell No.8332949851. | 6,70,950/- | 6,90,999/- | **7,15,000/-** | 1,67,738/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | Sri Akula Kamaraju, S/o A.Kannaiah, D.No.21-7-20, Ramaraju Street, Mutyalampadu, Vijayawada-520011. Cell No.9505252111. | 6,70,950/- | 6,95,950/- | 7,10,000/- | 1,67,738/- | 2వ టెండరుదారుడు |

M/s.ముత్యాలంపాడు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ పెనుమెత్స వెంకట సుబ్బరాజు, టెండరుదారుడు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తముగా రూ.7,15,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.44,050-/లు అదనముగా ఆఫర్ చేసియున్నారు.

కావున, పైన తెలిపిన విధముగా ముత్యాలంపాడు కర్మల భవనమునకు సంవత్సరమునకు రూ.7,15,000/-లను M/s.ముత్యాలంపాడు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీ పెనుమెత్స వెంకట సుబ్బరాజు, టెండరుదారుడు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-333/2008 – E.No.17167)

24/252- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, తేది.23.01.2023 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయి సంఘము వారి అనుమతి తీసుకోవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O. నోటు Rc.E.O.A.No.22/2018, తేది.06.10.2023 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయి సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకోవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో ఇంజనీరింగ్ విభాగము నందు పరిపాలనా అవసరము దృష్ట్యా 2023-2024 సంవత్సరంలో (01-05-2023 to 30.09.2023) వరకు రూ.5.00 లక్షల లోపు నామినేషన్ పద్దతిలో ఆమోదము పొందిన 55 అత్యవసర పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో ఇంజనీరింగ్ విభాగము నందు 01-05-2023 to 30.09.2023 వరకు పరిపాలనా అవసరము దృష్ట్యా నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 55 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయి సంఘము వారి ర్యాటిఫికేషన్ ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.వి1-119710/2023)

25/253- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చిన్న చిన్న వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ కొరకు 2000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 3 నెం. లు, 6000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను - 1 నెం. ను కృష్ణా జిల్లా యస్ సి, యస్ సి. సొసైటీ లిమిటెడ్ (యస్ సి కార్పొరేషన్ వారు) సఫారి కర్మచారి లబ్దిదారులకు NSKFBC 2016–2017 పధకం క్రింద మంజూరు చేసి, వాటిని 5 సంవత్సరముల కాలం పాటు అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు ట్రై పార్టీ ఒడంబడిక చేసుకొనబడినది. సదరు ఒడంబడిక పై గౌరవనీయులైన స్థాయి సంఘము వారు 11 నెలలు వినియోగించుటకు SCR No. SC/2020-2021/14/86, తేది.07-10-2021న ఆమోదించినారు.

కావున స్థాయి సంఘము వారి ఆమోదము ప్రకారముగా వాహనాల యొక్క అద్దె ప్రాతిపదికన వినియోగించు కాల పరిమితి తేది.31-08-2023న ముగిసినది, అధికారుల ఆదేశాల మేరకు మరియొక 11 నెలల కాలం పాటు 2000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 3 నెం.లు మరియు 6000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను-1 నెం.ను అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు అంచనాలను తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the SafaiKarmachari Group | Type of Vehicle | Monthly Hire Charges including EMI, Salaries, Maintenance and Margin Rs. | Period | Total Amount Rs. |
|---|---|---|---|---|---|
| 1 | DaminiSafaiKaramchari Group | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 2 | Amruthavarshini SafaiKaramchari Group | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 3 | Kavyasri SafaiKaramchari Group, Vijayawada | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 4 | V.Suresh & Others | 6000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,34,000/- | 11 Months | 14,74,000.00 |
| TOTAL = | | | | | 49,39,000.00 |

కావున పైన తెలిపిన లబ్దిదారుల గ్రూప్ ల నుండి వాహనములను అద్దె ప్రాతిపదికన మరియొక 11 నెలల కాలానికి వినియోగించుటకు అందు నెలవారీ అద్దె ఛార్జీలు, ఇ.ఎం.ఐ, జీతాలు, నిర్వహణ మరియు మార్జిన్ లతో కలిపి 4 వాహనాలకు గాను అగు మొత్తము వ్యయము రూ.49,39,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నిధుల నుండి చెల్లించుటకు మరియు వాహనములకు అవసరమగు ఇంధనమును విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఇచ్చుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ సి. వి1-101415/2019)

సెక్రటరీ i/c,

విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 01-02-2024**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.01-02-2024 గురువారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.01-02-2024న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/229 | ధృవీకరించడమైనది. |
| 2/230 | ఆమోదించడమైనది. |
| 3/231 | ఆమోదించడమైనది. |
| 4/232 | ఆమోదించడమైనది. |
| 5/233 | ఆమోదించడమైనది. |
| 6/234 | ఆమోదించడమైనది. |
| 7/235 | ఆమోదించడమైనది. |
| 8/236 | ఆమోదించడమైనది. |
| 9/237 | ఆమోదించడమైనది. |
| 10/238 | ఆమోదించడమైనది. |
| 11/239 | రికార్డుచేయడమైనది. |
| | **Additional Subjects:** |
| 12/240 | ర్యాటిఫై చేయడమైనది. |
| 13/241 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 14/242 | ఆమోదించడమైనది. |
| 15/243 | ర్యాటిఫై చేయడమైనది. |
| 16/244 | ఆమోదించడమైనది. |
| 17/245 | ఆమోదించడమైనది. |
| 18/246 | ఆమోదించడమైనది. |
| 19/247 | ఆమోదించడమైనది. |
| 20/248 | ఆమోదించడమైనది. |
| 21/249 | ఆమోదించడమైనది. |
| 22/250 | ఆమోదించడమైనది. |
| 23/251 | ఆమోదించడమైనది. |
| 24/252 | ర్యాటిఫై చేయడమైనది. |
| 25/253 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 11/239 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.1.2024 నుండి 21.01.2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. సెం. | వివరములు | 1.1.2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 21.1.2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 7,31,48,276 | 6,08,38,325 | 13,39,86,601 | 9,88,44,235 | 3,51,42,366 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,64,75,752 | 94,78,914 | 5,59,54,666 | 75,43,589 | 4,84,11,077 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 21,21,87,323 | 4,56,60,291 | 25,78,47,614 | 11,76,56,903 | 14,01,90,711 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | 0 | 8,44,55,330 | 0 | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 198,02,02,919 | 0 | 198,02,02,919 | 0 | 198,02,02,919 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,41,020 | 0 | 2,41,020 | 0 | 2,41,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 8,11,32,523 | 0 | 8,11,32,523 | | 8,11,32,523 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 35,06,967 | 0 | 35,06,967 | | 35,06,967 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.1.2024 నుండి 21.01.2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 1.1.2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 21.1.2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 47,22,507 | 47,22,507 | 47,22,507 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 0 | 0 | 0 | 0 |
| 31 | కాపు కార్పోరేషన్ నిధులు | 23,01,525 | 0 | 23,01,525 | 0 | 23,01,525 |
| 32 | దుర్గగుడి అభివృద్ధి నిధులు | 27,62,609 | 60,91,400 | 88,54,009 | 47,99,121 | 40,54,888 |

| 1.1.2024 నుండి 21.1.2024 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 2,48,74,095 |
| 2 | ఇతర పన్నులు | 2,76,51,457 |
| 3 | వృత్తి పన్ను | 1,92,85,592 |
| 4 | ట్రాన్స్ఫర్ డ్యూటీ | 1,34,56,605 |
| 5 | ఇతరములు | 2,12,30,867 |
| | **మొత్తం** | **10,64,98,616** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 6,10,83,909 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 30,29,225 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,35,200 |
| 4 | జీత భత్యములు | 60,47,458 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 20,61,836 |
| 6 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 13,053 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 18,70,460 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 3,32,488 |
| 9 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,84,416 |
| 10 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 44,41,975 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 16,33,190 |
| 12 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 10,37,133 |
| 13 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,18,112 |
| 14 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 8,15,328 |
| 15 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 5,00,000 |
| 16 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,56,644 |
| 17 | లీగల్ సెల్ సెక్షన్ "సీ" బిల్లులు | 14,96,557 |
| 18 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 6,08,475 |
| 19 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 4,60,885 |
| 20 | టెలిఫోన్ బిల్లులు | 1,12,861 |
| 21 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 22 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 88,99,991 |
| 23 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,38,530 |
| 24 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్థంభముల కొరకు చెల్లింపులు | 3,79,052 |
| 25 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 2,00,000 |
| 26 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 12,48,496 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 2,90,261 |
| 28 | PRO గౌరవ వేతనము | 39,700 |
| | **మొత్తము** | **9,88,44,235** |

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల JANUARY 2024 (1.1.2024 to 21.1.2024) నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 8,03,25,278 |
| 2 | LTCC వారికి చెల్లింపులు | 3,43,62,341 |
| 3 | డిజిటల్ క్లాసు రూమ్ కొరకు చెల్లింపులు | 8,32,608 |
| 4 | పేపర్ బిల్ చెల్లింపులు | 21,36,676 |
| | **మొత్తము** | **11,76,56,903** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

30/1/24
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

30/01/24
M3

Supdt
30/01/24